మీ గళం.. మా కలం...!

# నమస్తే హైదరాబాద్

www.namasthehyderabad.in

తెలుగు దిన పత్రిక

రంగా రెడ్డి సంపుటి : 13 సంచిక :188 ఎడిటర్: గొడిశాల సోమయ్య శుక్రవారం 06-12-2024 పేజీలు :4 వెల : 2రూ

విలేకరులు కావలెను

నిత్యనూతనంగా వెలువడుతూ విశేష ప్రజాధరణ పొందుతున్న నమస్తే హైదరాబాద్ తెలుగు దినపత్రికకు తెలంగాణ రాష్ట్రం లోని అన్ని జిల్లా, మండల కేంద్రాలలో విలేకరులు కావలెను

సీనియర్‌లకు ప్రాధాన్యం కొత్తవారికి అవకాశం

Ph: 9912580066

## ఇందిరమ్మ ఇండ్లలో వారికే ప్రాధాన్యం..

నమస్తే హైదరాబాద్ : ప్రతి శాసనసభ నియోజకవర్గానికి 3,500 ఇళ్ల చొప్పున రాష్ట్రంలో తొలి ఏడాదిలో 4.50 లక్షల ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం ప్రారంభిస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు. ప్రతి ఇంటికి రూ.5 లక్షలు ఇస్తున్నామని.. దేశంలో ఇంత మొత్తం కేటాయిస్తున్న రాష్ట్రం తెలంగాణేనని ఆయన స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో ఇందిరమ్మ ఇండ్ల మొబైల్ యాప్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. దేశంలో ఇళ్ల నిర్మాణం ద్వారా పేదలకు ఆత్మ గౌరవాన్ని ఇందిరా గాంధీ కల్పించారని కొనియాడారు.ఆత్మగౌరవంతో బతకాలనుకుంటే సొంత ఇల్లు ఉండాలని, ఆ కల నెరవేరాలనే ఇందిరా గాంధీ ఇళ్లు నిర్మించి ఇచ్చారని సీఎం తెలిపారు. దేశంలో గుడి లేని ఊరు ఉండొచ్చేమో కానీ ఇందిరమ్మ కాలనీ లేని ఊరు ఈ దేశంలోనే లేదని చెప్పగలనని సీఎం పేర్కొన్నారు . కూడు.. గూడు.. గుడ్డ%ౌ% నినాదాన్ని ఇందిరా గాంధీ ఆచరణలోకి తీసుకువచ్చారన్నారు. సీలింగ్ యాక్ట్ ద్వారా గిరిజనులు, దళితులకు మిగులు భూముల పంపిణీ చేపట్టారని, ఇళ్ల నిర్మాణం చేపట్టారని తెలిపారు. ఇందిరమ్మ హయాంలో ఇంటి నిర్మాణానికి రూ.10 వేలు కేటాయిస్తే.. వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు అది రూ.1.25 లక్షలకు చేరిందని%ౌ% పెరిగిన ధరల ప్రకారం ఇప్పుడు తమ ప్రభుత్వం రూ.5 లక్షలు ఇస్తోందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. ఎటువంటి లోటుపాట్లకు తావులేకుండా.. గ్రీన్‌ఛానల్ ద్వారా లబ్ధిదారులకు రూ.5 లక్షలు అందజేస్తామని ముఖ్యమంత్రి తెలిపారు. తొలి ఏడాది సొంత స్థలం ఉన్నవారికి ఇళ్లు మంజూరు చేస్తామని, దివ్యాంగులు, వ్యవసాయ కూలీలు, పారిశుద్ధ్య సిబ్బంది, దళితులు, గిరిజనులు, వితంతువులు, ట్రాన్స్‌జెండర్లకు ఇళ్ల కేటాయింపులో ప్రాధాన్యం ఇస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. ఇందిరా గాంధీ ప్రధానమంత్రిగా ఉన్నప్పుడు, ఎన్టీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న కాలంలో గిరిజనులకు ఇళ్లు కేటాయించారని, ఆ తర్వాత వారికి ఇళ్ల కేటాయింపు సక్రమంగా జరగలేదన్నారు. తమ ప్రభుత్వం ఐటీడీఏల పరిధిలోని నియోజకవర్గాలు, ప్రాంతాల్లోని గిరిజనుల కోసం ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపులో ప్రత్యేక కోటా ఇస్తుందని వెల్లడించారు. నల్లమల్లలోని చెంచులు%ౌ% ఆదిలాబాద్‌లోని గోండులు%ౌ% భద్రాచలంలోని కోయలు.. ఎవరైతే తెలంగాణ మట్టి మనుషులో.. తెలంగాణ మూల పురుషులో వారికి ఇందిరమ్మ ఇళ్లను ప్రత్యేకంగా కేటాయిస్తామని



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. ఇంద్రవెల్లికి వెళ్లి తాను స్వయంగా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పట్టాలు అందజేసిన విషయాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో ఈ నమూనానే పాటించాలని తాము సూచించడం లేదని, అదే సమయంలో తమకున్న స్థలంలో ప్రతి అంగుళాన్ని లబ్ధిదారులు వినియోగించుకునేలా ప్రతి మండల కేంద్రంలో మోడల్ హౌస్‌లు నిర్మిస్తామని.. లబ్ధిదారులు తమ అవగాహన కోసం వాటిని చూడాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. లబ్ధిదారులు తమ స్థోమతకు తగ్గట్లు అదనపు గదులు నిర్మించుకునే వెసులుబాటు కల్పిస్తున్నామని సీఎం చెప్పారు.

## బీఆర్ఎస్ నేతల అరెస్ట్‌తో హైటెన్షన్.



నమస్తే హైదరాబాద్ :బుధవారం బంజారాహిల్స్ పోలీసుల విధులకు ఆటంకం కలిగించారన్న కేసులో గురువారం బీఆర్ఎస్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డిని పోలీసులు అరెస్ట్ చేశారు. ప్రభుత్వాధికారి విధులకు ఆటంకం కలిగించడం.. ఉద్దేశపూర్వకంగా నిర్బంధించేందుకు యత్నించాడంటూ పోలీసులు కౌశిక్‌రెడ్డిపై కేసులు నమోదు చేశారు. కౌశిక్ రెడ్డి అరెస్టు సందర్భంగా ఆయన ఇంటిదగ్గర హైడ్రామా నెలకొంది. పోలీసులు బెడ్‌రూమ్‌లోకి వెళ్లి కౌశిక్‌ను అరెస్ట్ చేశారంటూ బీఆర్ఎస్ నేతలు ఆందోళనకు దిగారు. దీంతో హరీశ్‌రావు సహా బీఆర్ఎస్ నేతలను అదుపులోకి తీసుకున్నారు పోలీసులు. కౌశిక్‌రెడ్డిని బంజారాహిల్స్ పోలీస్‌స్టేషన్‌కు, హరీశ్‌రావును గచ్చిబౌలి పీఎస్‌కు తరలించారు పోలీసులు. ముందు జాగ్రత్తగా హరీశ్‌రావును అదుపులోకి తీసుకున్నట్టు తెలిపారు పోలీసులు.కౌశిక్‌రెడ్డి భార్య షాలిని పోలీసులకు మెడికల్ రిపోర్ట్‌లు సమర్పించారు. మెడిసిన్స్ ఇచ్చేందుకు అనుమతివ్వాలని పోలీసులను కోరారు. ఉదయం నుంచి బంజారాహిల్స్ పీఎస్ దగ్గరే ఉ

2లో

## జేఎల్ పోస్టులకు ఎంపిక జాబితా విడుదల



నమస్తే హైదరాబాద్ :హైదరాబాద్, డిసెంబరు : ఇంటర్మీడియట్ బోర్డు పరిధిలో జూనియర్ లెక్చరర్ల(జేఎల్) పోస్టులకు ఎంపికైన అభ్యర్థుల జాబితాను పబ్లిక్ సర్వీసు కమిషన్ అధికారులు విడుదల చేశారు. బాటనీ, బాటనీ ఉర్దూ మీడియం, హిందీ, తెలుగు, జువాలజీ, జువాలజీ ఉర్దూ మీడియం జేఎల్ పోస్టులకు ఎంపికైన వారివివరాలను వెబ్‌సైట్‌లో ఉంచినట్లు అధికారులు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. మరోవైపు రాష్ట్రంలోని జూనియర్ కళాశాలల ప్రిన్సిపాల్స్ పోస్టులను భర్తీచేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. జేఎల్‌లకు పదోన్నతులను కల్పించడం ద్వారా వాటిని భర్తీ చేయనున్నారు. ఈ మేరకు జేఎల్‌ల సీనియారిటీ జాబితాను సిద్ధం చేయాలని అధికారులకు ఇంటర్ బోర్డు కార్యదర్శి సూచించారు.

## కేసీఆర్ తన పెద్దరికాన్ని నిలబెట్టుకోవాలి:

నమస్తే హైదరాబాద్ :పెద్దరికాన్ని నిలబెట్టుకోవాలి.. ఇప్పటికైనా కేసీఆర్ అసెంబ్లీకి రావాలి.. అంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ప్రభుత్వం అంటే కేవలం కాంగ్రెస్ సభ్యులే కాదు.. 119 ఎమ్మెల్యేలు అంటూ తెలిపారు. ప్రభుత్వంలో కేసీఆర్ ప్రతిపక్షనాయకుడి బాధ్యతను నిర్వర్తించాలంటూ కోరారు.. అసెంబ్లీలో ప్రభుత్వానికి, ప్రతిపక్షానికి ఒకే ప్రాధాన్యం ఉంటుందని వివరించారు.. ప్రతిపక్ష నాయకుడిగా ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టడమే కాకుండా.. సూచనలు ఇవ్వాలని కోరారు. గురువారం సచివాలయంలో ఇందిరమ్మ ఇళ్ల పథకం యాప్ ను సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులతో కలిసి ప్రారంభించారు.. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రభుత్వానికి విపక్ష నేతలు సూచనలు ఇచ్చే సంప్రదాయం గతంలో ఉండేదన్నారు.. ఆ సంప్రదాయాన్ని ఇప్పుడు దెబ్బతీస్తున్నారంటూ మండిపడ్డారు.. పాలక, ప్రతిక్షాలు అంటే శత్రుపక్షాలు అన్నట్టుగా వాతావరణం సృష్టించారని.. ప్రభుత్వం అంటే 64 మంది కాంగ్రెస్ సభ్యులు మాత్రమే కాదు.. 119 మంది సభ్యులు కలిస్తేనే ప్రభుత్వం అంటూ వివరించారు. ప్రతిపక్షనాయకుడిగా కేసీఆర్‌కు బాధ్యత లేదా అంటూ ప్రశ్నించారు సీఎం రేవంత్. ప్రజాస్వామ్యంలో ఎవరి పాత్ర వాళ్లు పోషిస్తేనే రాష్ట్రానికి మేలు జరుగుతుందన్నారు. ఫామ్‌హౌస్‌లు, పార్టీ ఆఫీసులు కట్టుకోవడంలో చూపించిన శ్రద్ధ.. పేదల ఇళ్లు నిర్మించడంలో చూపించలేదని బీఆర్ఎస్‌పై విమర్శలు చేశారు సీఎం రేవంత్. పేదల ఇళ్ల నిర్మాణంపై గత ప్రభుత్వంపై ఫోకస్ పెట్టలేదన్నారు. కేటీఆర్, హరీష్‌రావుది చిన్నపిల్లల మనస్తత్వం అంటూ కామెంట్ చేశారు సీఎం రేవంత్‌రెడ్డి. వాళ్లది శాడిస్టిక్ మెంటాలిటీ అంటూ విమర్శలు చేశారు.

ఆత్మగౌరవంతో బతకాలనేది ప్రతి ఒక్కరి కల అని.. పేదల కలను ఆనాడే ఇందిరమ్మ గుర్తించిందన్నారు సీఎం రేవంత్ రెడ్డి.. కూడు, గూడు, గుడ్డ ప్రతి ఒక్కరికీ అందించాలనేది ఇందిరమ్మ ఆలోచన అని.. తెలిపారు. వ్యవసాయ ల్యాండ్ సీలింగ్ యాక్ట్‌తో పేదలకు పట్టాలు ఇచ్చారు .. ఒక్క తెలంగాణలోనే 35లక్షల భూ పంపకాలు చేపట్టారన్నారు.. ఆత్మగౌరవంతో బతకాలనే కల



నెరవేరాలంటే సొంత ఇల్లు ఉండాలన్నారు.. గుడి లేని ఊరు ఉండొచ్చేమో గానీ.. ఇందిరమ్మ ఇల్లు లేని ఊరు లేదంటూ తెలిపారు.. లక్ష్యం ఎంత గొప్పదైనా అమలులో లోపం ఉంటే విశ్వసనీయత దెబ్బ తింటుందని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. అసలైన అర్హులకే ఇళ్లు అందించే ప్రయత్నం చేస్తున్నామని.. ప్రజాపాలనలో వచ్చిన అప్లికేషన్ల పరిశీలనతో పాటు.. ఏఐని ఉపయోగించి లబ్ధిదారులను ఎంపిక చేస్తామన్నారు. రాష్ట్రంలో నాలుగున్నర లక్షల ఇళ్ల నిర్మాణానికి అనుమతులు ఇచ్చామని తెలిపారు.

### 5లక్షల ఆర్థిక సాయం..

ఇందిరమ్మ ఇళ్ల పథకం యాప్ ద్వారా ప్రభుత్వం దరఖాస్తుదారుల వివరాలను సేకరించింది.. పైలట్ ప్రాజెక్ట్‌గా మహబూబ్‌నగర్, నిజామాబాద్, భద్రాద్రి కొత్తగూడెం, మెదక్ జిల్లాల్లో వివరాల సేకరణ జరగనుంది.. తొలి విడతగా ప్రతి నియోజకవర్గానికి 3500 ఇళ్లను ప్రభుత్వం కేటాయించింది. సొంత నివాస స్థలాలు ఉన్నవారికి మొదటి విడతలో అవకాశం ఇవ్వనునరు.. ఇంటి నిర్మాణానికి ప్రభుత్వం నుంచి రూ.5లక్షల ఆర్థిక సాయం అందించనుంది.

## మూడోసారి మహారాష్ట్ర సీఎంగా ప్రమాణస్వీకారం

నమస్తే హైదరాబాద్ :మహారాష్ట్రలో మహాయుతి సర్కార్ కొలువు తీరింది. మూడోసారి ముఖ్యమంత్రిగా దేవేంద్ర ఫడ్నవీస్ ప్రమాణం చేశారు. డిప్యూటీ ముఖ్యమంత్రులుగా షిండే , అజిత్‌పవార్ ప్రమాణం చేశారు. ఈ కార్యక్రమానికి ప్రధాని మోదీతో పాటు పలువురు కేంద్రమంత్రులు హాజరయ్యారు. ఏపీ సీఎం చంద్రబాబు కూడా కార్యక్రమానికి హాజరయ్యారు. మహారాష్ట్ర సీఎంగా దేవేంద్ర ఫడ్నవీస్ మూడోసారి ప్రమాణం చేశారు. ముంబై ఆజాద్ మైదాన్‌లో కలర్‌ఫుల్‌గా ప్రమాణ స్వీకార కార్యక్రమం జరిగింది. ప్రధాని మోదీ , కేంద్రమంత్రులు అమిత్‌షా ,

2లో



## అల్లు అర్జున్‌పై కేసు నమోదు..

నమస్తే హైదరాబాద్ : హైదరాబాద్, డిసెంబర్ 05: సినీ నటుడు అల్లు అర్జున్‌పై కేసు నమోదైంది. అల్లు అర్జున్‌తో పాటు ఆయన సెక్యూరిటీపైనా కేసు నమోదు చేశారు చిక్కడపల్లి పోలీసులు. పుష్ప-2 సినిమా విడుదల సందర్భంగా సంధ్య థియేటర్ దగ్గర తొక్కిసలాటలో మహిళ మృతికి కారణమైనందున ఆయనపై ఈ కేసు నమోదు చేశారు పోలీసులు.

2లో



NH paper 06-12-24 (4).pmd 1 12/6/2024, 12:56 AM

# బీఆర్ఎస్ నేతల అరెస్ట్‌తో హైటెన్షన్.

న్నారు బీఆర్ఎస్ నేతలు. ఎర్రబెల్లి, తలసాని, వివేకానంద, సబిత, ఎమ్మెల్సీ కవిత కౌశిక్‌రెడ్డిని పరామర్శించారు. హరీశ్‌రావును గచ్చిబౌలి పీఎస్‌కు తరలించడంతో బీఆర్ఎస్ నేతలు అక్కడికి క్యూ కట్టారు. నిరంజన్‌రెడ్డి, ఎమ్మెల్సీ కవిత హరీశ్‌రావును పరామర్శించారు. విడతల వారీగా వెళ్లి పీఎస్ ముందు ధర్నాకు దిగారు. హరీశ్‌రావును విడదల చేయాలని డిమాండ్ చేస్తూ ఆందోళనకు దిగిన పల్లా రాజేశ్వర్‌రెడ్డి, ఒంటేరు ప్రతాప్‌రెడ్డిని అదుపులోకి తీసుకున్న పోలీసులు నార్సింగ్ పీఎస్‌కు తరలించారు. రాత్రి 8 గంటలకు హరీశ్‌రావును విడుదల చేశారు. ఫిర్యాదు చేయడానికి వచ్చిన కౌశిక్‌రెడ్డిని పోలీసులు అరెస్ట్ చేయడం అన్యాయమన్నారు ఎమ్మెల్సీ కవిత. మాజీమంత్రులను, ఎమ్మెల్యేలను అన్యాయంగా అదుపులోకి తీసుకున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు కవిత. బీఆర్ఎస్ నేతల అరెస్ట్‌ను ఖండించారు ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్. అరెస్టులకు భయపడేదిలేదన్నారాయన. మరోవైపు అరెస్టులకు నిరసనగా రాష్ట్రవ్యాప్తంగా గులాబీ నేతలు ఆందోళనకు దిగారు.

# మూడోసారి మహారాష్ట్ర సీఎంగా ప్రమాణస్వీకారం

రాజ్‌నాథ్ సింగ్, శివరాజ్‌సింగ్ చౌహాన్‌తో పాటు హేమాహేమీలు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. దీంతో మహారాష్ట్రలో గత రెండు వారాలుగా నెలకొన్న సస్పెన్స్‌కు తెరపడింది. మహారాష్ట్ర గవర్నర్ రాధాకృష్ణన్ సీఎంతో పాటు ఇద్దరు డిప్యూటీ సీఎంలతో ప్రమాణం చేయించారు. మహాయుతి నేతలను ప్రధాని మోదీ అభినందించారు.ఫడ్నవీస్ కేబినెట్‌లో ఉపముఖ్యమంత్రులుగా ఏక్‌నాథ్‌షిండే , అజిత్‌పవార్ ప్రమాణం చేశారు. ఎన్డీఏ పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు కూడా ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఏపీ సీఎం చంద్రబాబు కూడా ప్రమాణస్వీకారానికి హాజరయ్యారు. ప్రముఖ వ్యాపారవేత్తలు , బాలీవుడ్ స్టార్స్‌తో పాటు మాజీ క్రికెటర్ సచిన్ కూడా సతీసమేతంగా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. బాలీవుడ్ స్టార్స్ షారూఖ్‌ఖాన్ , సల్మాన్‌ఖాన్ ఈ కార్యక్రమంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.రణబీర్‌కపూర్, సంజయ్‌దత్ కూడా పాల్గొన్నారు. మహాయుతి కూటమి ఐక్యతను సూచిస్తూ ఫడ్నవీస్ , షిండే , అజిత్‌పవార్ ఒకేసారి వేదిక మీదకు విచ్చేశారు. దాదాపు 50 వేల మంది ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. అసెంబ్లీ ఎన్నికల్లో 288 స్థానాల్లో 230 స్థానాల్లో మహాయుతి కూటమి ఘనవిజయం సాధించింది. ఏక్‌నాథ్‌షిండే డిప్యూటీ సీఎం పదవిని చేపడుతారా ? లేదా ? అన్న విషయంపై చివరి వరకు ఉత్కంఠ కొనసాగింది. అయితే డిప్యూటీ సీఎంగా ప్రమాణం చేసిన తరువాత షిండే ప్రధాని మోదీ ఆశీర్వాదాలు తీసుకున్నారు

# అల్లు అర్జున్‌పై కేసు నమోదు..

ఈ వ్యవహారంపై చిక్కపల్లి పోలీసులకు తెలంగాణ న్యాయవాదులు ఫిర్యాదు చేశారు. మహిళ మృతికి కారకులపై చర్యలు తీసుకోవాలని కోరారు. అనేక ఫిర్యాదు వచ్చిన నేపథ్యంలో పోలీసులు కేసు నమోదు చేశారు.పుష్ప-2 సినిమా విడుదల సందర్భంగా ఆర్టీసీ క్రాస్ రోడ్స్‌లోని సంధ్య థియేటర్ వద్ద తొక్కీసలాట జరిగింది. ఈ ఘటనలో రేవతి అనే మహిళ మృతి చెందింది. ఆమె కుమారుడు తీవ్ర గాయాలతో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. మహిళ మృతికి ప్రత్యక్షంగా, పరోక్షంగా కారణమైన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని కోరుతూ తిరుపతి వర్మ నేతృత్వంలో న్యాయవాదులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. హీరో అల్లు అర్జున్‌తో పాటు డైరెక్టర్ సుకుమార్, మైత్రి మూవీ మేకర్స్‌పై కేసులు నమోదు చేయాలని కోరారు. చనిపోయిన బాధితుల కుటుంబానికి చిత్ర యూనిట్ అండగా నిలవాలని, చనిపోయిన బాధితురాలి కుటుంబానికి కోటి రూపాయల నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. లేకపోతే హైకోర్టులో న్యాయపరమైన పోరాటం చేస్తామని హెచ్చరించారు. ఇప్పటి వరకు అల్లు అర్జున్ స్పందించక పోవడం బాధకరం అని.. బాదితులకు న్యాయం జరిగేంతవరకు ఫైట్ చేస్తామని న్యాయవాదులు స్పష్టం చేశారు.

# అయ్యప్ప సేవా సమితి అన్నదాన కార్యక్రమం ప్రారంభం



కాజిపేట్ డిసెంబర్ 5 నమస్తే హైదరాబాద్ మడికొండ అయ్యప్ప స్వాములు, భక్తులు గురువారం గురు స్వాముల ఆధ్వర్యంలో శ్రీ మెట్టు రామలింగేశ్వర అయ్యప్ప సేవా సమితిని ఏర్పాటు చేసుకున్నారు. శ్రీ మెట్టు రామలింగేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో స్వాములు భక్తులు సమావేశమై కమిటీ నిర్మాణం చేసుకొని అన్నదాన కార్యక్రమం ప్రారంభించారు. ఈ సమావేశంలో స్వాములు, భక్తులు వారి వారి అభిప్రాయాలు తెలుపుతూ అన్నదాన కార్యక్రమం, అయ్యప్ప స్వామి ఆలయ నిర్మాణానికి ముందడుగు వేశారు. దండిగం సతీష్ కుమార్, మదీనా, పల్లపు నర్సింగరావు, జనగాం రాజకుమారులు అన్నదానం చేయగా సుమారు 150 మంది అయ్యప్ప స్వాములు, భక్తులు పాల్గొన్నారు.

# 62వ డివిజన్ అభివృద్ధి పనులను ప్రారంభించిన, పశ్చిమ ఎం ఎల్ ఏ నాయిని రాజేందర్ రెడ్డి



కాజిపేట్ డిసెంబర్ 5 నమస్తే హైదరాబాద్ కాజిపేట లోని 62వ డివిజన్ రెహ్మత్ నగర్ లోని రూ.40లక్షలతో సీసీ డ్రెన్ రోడ్ పనులకు శంకుస్థాపన చేసి కొబ్బరి కాయ కొట్టి ప్రారంభించిన, వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి అనంతరం మీడియా తో మాట్లాడుతు కాంగ్రెస్ ప్రజా పాలనలో కాజిపేట్ ను అన్ని విధాలుగా అభివృద్ధి పదం లో తీసుకెళ్తానని మాట్లాడటం జరిగింది. ఈ కర్యక్రమంలో జక్కుల రవీందర్ యాదవ్ 62వ డివిజన్ కార్పొరేటర్ మాట్లాడుతు 62 డివిజన్ ఆదర్శ డివిజన్ గా తీర్చిదిద్దుతానని చెప్పడం జరిగింది , ఈ కార్యక్రమంలో విజయశ్రీ రజాలి 63వ కార్పొరేటర్, ,గుంటి కుమార్,సుంచు అశోక్, ఎం డి అంకుష్, ఎం డి రఫీ,అధికార ప్రతినిధి కుమ్మరి నిలక్క 62 డివిజన్ అధ్యక్షురాలు , ఎం వి సమతా రాజు, రజియా, సులోచన,డివిజన్ కాంగ్రెస్ నాయకులు, పాక ఓం ప్రకాష్, సిరిల్ లారెన్స్,ఇప్ప శ్రీకాంత్,పోగుల సీను, మంతుర్తి బొంద్యాల్ ,శివరాం,కూకట్ల రమేష్,శ్రీనివాస్ యాదవ్, రమేష్,రాజకుమార్, భైరబోయిన అశోక్, రమేష్ ,రాము, కరుణాకర్ ,%+ఔవీజ% అధికారులు స్థానిక ఎమ్మార్వో ఏ ఈ డి ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు కాలనీవాసులు , అభిమానులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మాజీ మేయర్ జక్కా వెంకటేట్ రెడ్డి జన్మదిన వేడుకలు





మేడిపల్లి (నమస్తే హైదరాబాద్): పీర్జాదిగుడా మున్సిపల్ కార్పొరేషన్ ప్రథమ పౌరుడు మాజీ మేయర్ జక్కా వెంకట్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా గురువారం బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో టిఆర్ఎస్ పార్టీ శ్రేణులు కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు ఘనంగా జరిపారు.అనంతరం శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా సాయి సురక్ష వృద్ధ ఆశ్రమంలో పండ్లు మరియు బ్రెడ్ ప్యాకెట్స్ వృద్దులకు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో 25వ డివిజన్ కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి,కార్పొరేటర్లు మహేష్ ,మధుసూదన్ రెడ్డి ,మాధావిరఘుపతి రెడ్డి ,కో ఆప్షన్ నదియజవిద్ ఖాన్ , కార్పొరేషన్ ప్రధాన కార్యదర్శి రఘువర్ధన్ రెడ్డి ,మహిళ అధ్యక్షురాలు నిర్మల మరియు బిఆర్ఎస్ పార్టీ పెద్దలు,కార్యకర్తలు,పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీశ్రీశ్రీ హరిహర పుత్ర అయ్యప్ప స్వామి మహా పడిపూజ మహోత్సవం..

మేడిపల్లి (నమస్తే హైదరాబాద్): పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బుద్ధనగర్ రోడ్డునెంబర్1లోహా శ్రీ శ్రీహా శ్రీ హరి హర పుత్ర అయ్యప్ప స్వామి మహా పడి పూజ మహోత్సవం ఆలేరు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బిర్లా ఫౌండేషన్ చైర్మన్ ఈసారపు యాదగిరి గౌడ్ స్వామి ఆధ్వర్యంలో మహా పడిపూజ రాజన్ గురుస్వామి, రవీందర్ గురుస్వామి బృందం ఘనంగా నిర్వహించారు ముఖ్య అతిథులుగా ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య,పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ అమర్ సింగ్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు భీమ్ రెడ్డి నవీన్ రెడ్డి, మద్ది యుగంధర్ రెడ్డి,సీనియర్ నాయకులు పప్పుల అంజిరెడ్డి, సురేందర్ రెడ్డి మరియు అయ్యప్ప స్వాములు తదితరులు పాల్గొన్నారు.





# నూతన వధూవరులను ఆశీర్వదించిన పిఎసిఎస్ డైరెక్టర్ వేణు



దేవరుప్పుల (నమస్తే హైదరాబాద్) దేవరుప్పుల మండల కేంద్రానికి చెందిన బుర్ర కవిత ప్రభాకర్ వారి కుమార్తె గురువారం వరలక్ష్మి రాజేష్ గౌడ్ వివాహం భార్గవి గార్డెన్ లో అంగరంగ వైభవంగా ఘనంగా జరిగింది. వివాహానికి ముఖ్యఅతిథిగా బిఆర్ఎస్ పార్టీ పిఎసిఎస్ డైరెక్టర్ నీలారాపు వేణు యాదవ్ పాల్గొని నూతన వధూవరులను అక్షంతలతో ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో, కామరెడ్డి గూడెం బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు ఎల్లబోయిన గిరి యాదవ్ , తీగల యాదగిరి,తదితరులు పాల్గొన్నారు.

# హషిష్ ఆయిల్.తరలిస్తున్న ముఠాను పట్టుకున్న ఎస్టిఎఫ్ టీం



నమస్తే హైదరాబాద్, శేరిలింగంపల్లి న్యూస్ : చందానగర్ రైల్వే స్టేషన్ సమీపంలో హషిష్ ఆయిల్ ను పోలీసులు పట్టుకున్నారు. ఒరిస్సా ప్రాంతం నుంచి హైదరాబాద్ కు హషిష్ ఆయిల్ తరలిస్తున్నారని సమాచారం అందుకున్న స్పెషల్ టాస్క్ ఫోర్స్ టీం తనిఖీలు నిర్వహించారు. అనుమానంగా ఉన్న కారును తనిఖీలు నిర్వహించారు. కారులో గట్టుచప్పుడు కాకుండా ఇద్దరు వ్యక్తులు 1.5 కేజీ ఆయిల్ ను తరలిస్తున్నట్లు గుర్తించారు. పట్టుబడిన ఆయిల్ విలువ రూ.5లక్షలు ఉంటుందని అధికారులు తెలిపారు. కారును సీజ్ చేసి, ఇద్దరిని అదుపులో తీసుకుని కేసు నమోదు చేశారు.పోలీసుల అదుపులో తీసుకున్నవారిలో ఒకరు కర్ణాటకకు చెందిన కొండే మల్లికార్జున్ కాగా.. మరోవ్యక్తి హైదరాబాద్ చెందిన మహమ్మద్ రహమాన్ ఖాన్ గా పోలీసుల గుర్తించారు. ఈ కేసుతో సంబంధం ఉన్నటువంటి హైదరాబాద్ కు చెందిన మహమ్మద్, ఒడిస్సా కు చెందిన రమేష్ గంగాధర్ లపై కూడా కేసు నమోదు చేశారు. వీరు పరారీలో ఉన్నట్లు ఎస్టిఎఫ్ సిఐ చంద్రశేఖర్ తెలిపారు. ఇదే టీం పురాణాపూర్ ప్రాంతంలో 1.1 కేజీల గంజాయిని కూడా పట్టుకున్నారు. ఈ రెండు కేసుల్లో తనిఖీలు నిర్వహించినటువంటి ఎక్సైజ్ సూపర్డెంట్ అంజిరెడ్డి, సీఐ చంద్రశేఖర్ ఎస్సై భరత్ కుమార్ తో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

# ధర్మసాగర్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా అడిగొప్పుల ప్రవీణ్



ధర్మసాగర్ డిసెంబర్ 5 నమస్తే హైదరాబాద్ తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ ఎన్నికలు ఆగస్ట్ నెలలో జరగగా ధర్మసాగర్ మండల కాంగ్రెస్ యువజన విభాగం అధ్యక్షుడిగా ధర్మసాగర్ గ్రామానికి చెందిన అడిగొప్పుల ప్రవీణ్ విజయం సాధించారు.. 733 ఓట్లు వచ్చినా ప్రవీణ్ అధ్యక్షుడిగా,493 ఓట్లు వచ్చిన దేవునూర్ గ్రామానికి చెందిన కొనగంటి రంజిత్ ఉపాధ్యక్షుడిగా ఎన్నికైనట్లు ఇండియన్ యూత్ కాంగ్రెస్ ఎలక్షన్ కమీషన్ వారు ప్రకటించారు..

# సీఎం సహాయనిధి చెక్కులను లబ్ధిదారులకు అందజేసిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి



ధర్మసాగర్ డిసెంబర్ 5 నమస్తే హైదరాబాద్ నిరుపేదలను అన్ని విధాలుగా అభివృద్ధి చేయడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పని చేస్తుందని మాజీ ఉప ముఖ్యమంత్రి స్టేషన్ ఘనపూర్ శాసనసభ్యులు కడియం శ్రీహరి అన్నారు. గురువారం హానుమకొండ, కనకదుర్గ కాలనీలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలోని ధర్మసాగర్, వేలేరు మండలాలు మరియు రాంపూర్, ఉనికిచర్ల గ్రామాలకు చెందిన 53 మంది లబ్దిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి కింద మంజూరైన 17 లక్షల 65వేల 500 రూపాయల విలువగల చెక్కులను లబ్దిదారులకు ఎమ్మెల్యే కడియం శ్రీహరి పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధికి, పేద ప్రజల అభ్యున్నతికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిరంతరం శ్రమిస్తున్నారన్నారు. ఆపత్కాలంలో పేదలకు అండగా నిలబడి వారికి వైద్య చికిత్సలకు ఆర్థికసాయాన్ని ప్రభుత్వం అందజేస్తుందన్నారు. పేదలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటు పెద్ద మొత్తంలో సీఎం ఆర్ఎఫ్ రిలీఫ్ ఫండ్ చెక్కులను అందించిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికే దక్కిందన్నారు. రాష్ట్రంలో ఉన్న నిరుపేదలను అన్ని రంగాలలో అభివృద్ధి చేయడమే లక్ష్యంగా అనేక సంక్షేమ పథకాలకు రూపకల్పన చేసి అమలు చేస్తున్నామని తెలిపారు. రాబోయే రోజుల్లో అనేక సంక్షేమాలు పథకాలు చేపట్టబోతున్నమని తెలిపారు. సంక్షేమ పథకాలు అందించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ముందుందని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మూడు రోజులు పత్తి కొనుగోలుకు సెలవు - శ్రీధర్

నాగారం, నమస్తే హైదరాబాద్ :(డిసెంబర్ 5)రైతు సోదరులకు తెలియజేయునది తిరుమలగిరి మార్కెట్ పరిధిలోగల సిసిఐ పత్తి కొనుగోలు కేంద్రాల మిల్లులలో కొనుగోలు చేసిన పత్తి నిలువలు అత్యధికంగా పేరుకుపోయినందున రైతులు తాము తేచ్చే పత్తి ఎగుమతులు దిగుమతులు దృష్ట్యా ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉన్నందున రైతుల శ్రేయస్సు కొరకు ఈనెల 06,07,08 తేదీలలో వరుసగా ఈ మూడు రోజులు పత్తి కొనుగోలు కేంద్రాలకు సెలవులు కావున ఇట్టి విషయాన్ని గమనించి రైతు సోదరులు పత్తి మిల్లుల దగ్గరికి ఎలాంటి పత్తిని తీసుకురాకూడదని తిరుమలగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యదర్శి శ్రీధర్ ఒక ప్రకటనలో తెలిపారు.

# మల్లు వెంకట నరసింహారెడ్డి 20 వ వర్ధంతి సందర్భంగా నివాళులర్పించిన - పులుసు సత్యం



నాగారం, నమస్తే హైదరాబాద్ :(డిసెంబర్ 5) నాగారం మండల కేంద్రంలో మల్లు వెంకట నరసింహారెడ్డి 20 వర్ధంతి సందర్భంగా గురువారం సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు పులుసు సత్యం ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు దేవరకొండ యాదగిరి, గుడుపురి వెంకటేశ్వర్లు, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పాలన అరచేతిలో వైకుంఠం

## బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి పోరెడ్డి కిషోర్



నమస్తే హైదరాబాద్ : కాంగ్రెస్ టీఆర్ఎస్ పార్టీల బంధం విడిపోదని ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీలోకి ప్రతిపక్ష ఎమ్మెల్యేలు చెరిపోవడం వాళ్ల స్నేహానికి నిదర్శనం అని బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి పోరెడ్డి కిషోర్ అన్నారు.సిద్దిపేట జిల్లా గజ్వేల్ నియోజకవర్గ కేంద్రంలో ఏర్పాటు చేసిన కాంగ్రెస్ ఏడాది పాలనపై నిరసన సభ బిజెపి పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. కాకి ,కోకిల మాదిరిగా కాంగ్రెస్ ,బిఆర్ఎస్ పార్టీల స్నేహం విడిపోని బంధమని మార్పు రావాలి అని ప్రజలు కోరుకుంటే గతంలో కేసీఆర్ కాలేశ్వరంలో అవినీతికి పాల్పడితే ,ప్రస్తుత ముఖ్యమంత్రి మూసి, హైడ్రా పేరుతో ప్రజల సొమ్మును దోచుకుతుంటున్నారని ఆయన ఘాటుగా విమర్శించారు. 6 గ్యారంటీలు 66 అబద్ధాలతో కర్ణాటకలో అధికారంలోకి వచ్చిన మాదిరిగా తెలంగాణ రాష్ట్ర ప్రజలను కూడా తమ మోసపూరిత హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు . కాంగ్రెస్ పార్టీలో ఏ నాయకుడిపైన వాళ్లలో వాళ్లకే నమ్మకం లేకుండా ఉందని ఏఐసీసీకి గులాం గిరి చేసి డబ్బుల సంచులు పంపిస్తే తప్ప ముఖ్యమంత్రి సీటు నిలబడదని ఆయన కాంగ్రెస్ పార్టీపై ఘాటుగా విమర్శలు చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు వెంకటరమణ ,నందన్ గౌడ్ ,జస్వంత్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు మనోహర్ యాదవ్ , బిజెపి మండల అధ్యక్షుడు పంజాల అశోక్ గౌడ్, జిల్లా నాయకులు సురేష్ , శశిధర్ రెడ్డి ,సింగం సత్తయ్య బిజెపి నేతలు పాల్గొన్నారు.


# ఒకే రోజు ఒకే సమయానికి రెండు వేరు వేరు తెలంగాణ తల్లి విగ్రహాలు..!

డిసెంబర్ 9%ౌ% తెలంగాణ రాజకీయాల్లో బిగ్‌డేగా నమోదు కాబోతోంది. సోనియా గాంధీ పుట్టినరోజును, ఏడాది ప్రజాపాలన సంబురాలకు ముగింపును ఒక్కటిగా చేర్చి.. హెవీవెయిట్ సెలబ్రేషన్స్‌కి మాస్టర్ ప్లాన్ రెడీ చేసుకుంది రేవంత్ సర్కార్. డిసెంబర్ 9న సచివాలయంలో జరిగే తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ ఈ సంబరాల్లో కీలకఘట్టం. కానీ.. ఇక్కడే మదర్ సెంటిమెంట్‌ని తెరమీదికి తీసుకొచ్చి.. తెలంగాణ తల్లి విగ్రహ నమూనాపై తీవ్రమైన అభ్యంతరాలు లేవనెత్తుతోంది బీఆర్ఎస్ పార్టీ.ఈ ఏడాది డిసెంబర్ 9ని తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. ప్రజాపాలన ఏడాది విజయోత్సవాల ముగింపు సందర్భంగా సర్కార్ నేతృత్వంలో సచివాలయంలో తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ జరగబోతోంది. అయితే, తెలంగాణలో పోటాపోటీ విగ్రహాలకు వేదిక కానుంది. ఒకే నగరంలో.. ఒకే సమయంలో.. ఒకే రోజు అధికార ప్రతిపక్ష పార్టీలు రెండు వేరువేరు తెలంగాణ తల్లి విగ్రహాలను ఆవిష్కరించాలని భావిస్తున్నాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సచివాలయంలో కొత్త తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరిస్తుంటే%ౌ% అదే సమయానికి మేడ్చల్ జిల్లా కార్యాలయంలో కేటీఆర్ పాత తెలంగాణ తల్లి విగ్రహాన్ని పునరావిష్కరించనున్నారు.

అసలు కాంగ్రెస్ పార్టీ ఆవిష్కరిస్తున్న విగ్రహం సవతి తల్లిదని%ౌ% అసలైన తెలంగాణ తల్లి విగ్రహం తమది అంటున్నారు బీఆర్ఎస్ నేతలు. తెలంగాణ మహిళా సమాజాన్ని అవమానించే విధంగా రేవంత్ రెడ్డి కొత్త రూపంలో ఓ విగ్రహాన్ని తయారు చేశారని, పక్కనున్న తెలుగు తల్లి విగ్రహం నగలు, కిరీటంతో ఉంటే, తెలంగాణ తల్లి విగ్రహం మాత్రం పేదరికంలో కనబడాల అని ప్రశ్నిస్తున్నారు. కాంగ్రెస్ మాత్రం ఇప్పటివరకు ఉన్న తెలంగాణ విగ్రహం హంగు ఆర్భాటాలతో, నగలు కిరీటాలతో, వడ్డానం పెట్టుకుని ఉండడాన్ని తప్పు పడుతున్నారు. ఈ విగ్రహం ఓ దొరసాని మాదిరిగా ఉందని సామాన్య తెలంగాణ మహిళను గుర్తుచేసేలా కొత్త తెలంగాణ విగ్రహాన్ని మేము రూపొందించమని కాంగ్రెస్ పార్టీ చెబుతుంది.

# 97 మందితో పోటీ పడి గెలుపు

నమస్తే హైదరాబాద్ : నిన్న విడుధలైన యువజన కాంగ్రెస్ ఎన్నికల ఫలితాలలో కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి ప్రధాన అనుచరుడు అయిన భువనగిరి పట్టణ వాసి పుట్ట గిరీష్ కుమార్ గౌడ్ 16125 ఓట్లు తెచ్చుకొని ఓపెన్ కేటగిరీ లో గెలుపొందడం జరిగింది.అలాగే పుట్ట గిరీష్ కుమార్ గత 16 ఏళ్ల నుండి కాంగ్రెస్ పార్టీలో క్రమశిక్షణ కలిగిన కర్యకర్తగా ఉంటూ విద్యార్థి దశ నుండి పార్టీకి పని చేసుకుంటూ 2007 నుండి 2011 %చీంబఅ% విద్యార్థి విభాగం లో పని చేస్తూ కాంగ్రెస్ పార్టీ మరియు శ్రీ రాహుల్ గాంధీ గారి ఆలోచనతో పేదవారు కూడా కాంగ్రెస్ పార్టీలో లీడర్ గా ఎదుగాలి అని 2012 లో ప్రవేశ పెట్టిన యువజన కాంగ్రెస్ ఎన్నికలో మొదటి సారి పోటీ చేసి భువనగిరి అసెంబ్లీ ప్రధాన కార్యదర్శిగా గెలుపొందాడు మరియు 2015లో రాండోవ సారి జరిగిన ఎన్నికలో భువనగిరి పార్లమెంట్ ఉపధ్యక్షుడిగా గెలుపొందడం జరిగింది మళ్ళీ 3వ సారి జరిగిన 2021 ఎన్నికలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా గెలుపొంది గాంధీ ఆఫీస్ అడ్మిన్ గా పని చేయడం జరిగింది అలాగే 2024 ప్రస్తుత సంవత్సరంలో జరిగిన ఎన్నికలో 16125 ఓట్లతో ఓపెన్ కేటగిరీ లో అఖండ విజయం 97 మందితో పోటీ పడి గెలుపు సాధించడం జరిగింది కావున నాకు ఓట్లు వేసి గెలిపించిన ఆలేరు మాజీ అసెంబ్లీ అధ్యక్షుడు ప్రస్తుత ఎన్నికలో జిల్లా ఉపాధ్యాక్షుడిగా 7000 వేల పైచిలుకు ఓట్లు సాధించి గెలుపొందిన గులారీ నందరాజ్ గౌడ్ గారికీ మరియు నల్గొండ జిల్లా నూతన అధ్యక్షుడిగా గెలుపొందిన మేకల్ ప్రమోద్ రెడ్డి గారికి మునుగోడు అసెంబ్లీ నూతన అధ్యక్షుడిగా గెలుపొందిన రాము యాదవ్ గారికీ, స్టేషన్ గన్పూర్ అసెంబ్లీ మాజీ అధ్యక్షుడు బస్వగని అనిల్ గౌడ్ గారికీ నాకు ఓట్లు వేసి నా గెలుపు కోసం అహర్నిశలు కృషి చేసి గెలిపించిన ప్రతి యొక్క యువజన కాంగ్రెస్ కార్యకర్తలు పేరు పేరున ప్రత్యేక ధన్యాదాలు తెలియజేశాడు.అలాగే యువకుల కోసం అహర్నిశలు కృషి చేస్తా అని తెలియజేయటం జరిగింది.



# సినిమా



## పెళ్లి కాకుండానే ఇద్దరు చిన్నారులను దత్తత తీసుకున్న టాలీవుడ్ హీరోయిన్..



సౌత్ ఇండస్ట్రీలో ఇప్పుడున్న క్రేజీ హీరోయిన్లలో ఆమె ఒకరు. అతి తక్కువ సమయంలోనే తనకంటూ మంచి గుర్తింపు తెచ్చుకుంది. మొదటి సినిమాతోనే నటిగా మెప్పించిన ఈ అమ్మడు.. సెకండ్ మూవీతో బ్లాక్ బస్టర్ హిట్ అందుకుంది. దీంతో తెలుగులో ఒక్కసారిగా ఆఫర్స్ పెరిగిపోయాయి. వరుస సినిమాలతో బాక్సాఫీస్ వద్ద సందడి చేసిన ఈ అమ్మడు ఖాతాలో కొన్ని డిజాస్టర్స్ కూడా చేరాయి. దీంతో ఈ అమ్మడు కొన్నాళ్లు సినిమాలకు బ్రేక్ తీసుకుంది. చదువుల కోసం సినిమాలకు దూరంగా ఉన్న ఆ వయ్యారి.. ఇప్పుడు రీఎంట్రీ ఇచ్చింది. అయితే ఇప్పుడిప్పుడే ఇండస్ట్రీలో స్టార్ డమ్ అందుకుంటున్న ఆ అమ్మాయి చిన్న వయసులోనే ఇద్దరు పిల్లలను దత్తత తీసుకుంది. ఆ ఇద్దరి ఆలనపాలన దగ్గరుండి చూసుకుంటుంది. ఇంతకీ ఆ అమ్మాయి ఎవరో తెలుసా.. ? తనే హీరోయిన్ శ్రీలీల.ఇన్నాళ్లు కథానాయికగా వరుస హిట్స్ అందుకున్న శ్రీలీల.. మొదటి సారి స్పెషల్ సాంగ్ చేసింది. ఐకాన్ స్టార్ అల్లు అర్జున్, డైరెక్టర్ సుకుమాక్ కాంబోలో వచ్చిన పుష్ప 2లో కిస్సిక్ పాటకు స్టెప్పులేసింది. ప్రస్తుతం ఈ మూవీ బాక్సాఫీస్ వద్ద దూసుకుపోతుంది. ఇందులో కిస్సిక్ పాటకు శ్రీలీల, బన్నీ స్టెప్పులు చూసి ఆశ్చర్యపోతున్నారు ఫ్యాన్స్. గత రెండేళ్లలో శ్రీలీల మూడు మెగా బడ్జెట్ చిత్రాల్లో నటించింది. ఇదిలా ఉంటే.. ప్రస్తుతం శ్రీలీలకు సంబంధించిన ఓ ఆసక్తికర విషయం ఫిల్మ్ వర్గాల్లో వైరలవుతుంది. అదెంటంటే.. శ్రీలీల ఇదివరకే ఇద్దరు చిన్నారులను దత్తత తీసుకుందట.ప్రస్తుతం శ్రీలీల వయసు 23 ఏళ్లు. అయితే కేవలం 21 ఏళ్లకే ఇద్దరు పిల్లలను దత్తత తీసుకుంది. ఆమె నటించిన 'బై టూ లవ్' సినిమా ప్రమోషన్స్ కోసం గతంలో మాతృశ్రీ మనోవికాస కేంద్రాన్ని సందర్శించింది. బుద్ధిమాంద్యం ఉన్న పిల్లల కోసం ఇది ప్రత్యేక పాఠశాల. శ్రీలీల ఇక్కడ ఇద్దరు పిల్లలను దత్తత తీసుకుంది. గురు, శోభిత అనే ఇద్దరి పిల్లలను దత్తత తీసుకుని వారికి కావాల్సిన సౌకర్యాలు అందిస్తుంది. అలాగే ఆ ఇద్దరి పిల్లల భవిష్యత్తుకు పూర్తి బాధ్యత తీసుకుంది. శ్రీలీల 14 జూన్ 2001న అమెరికాలోని మిచిగాన్‌లో జన్మించింది. తల్లి స్వర్ణలత బెంగళూరులో గైనకాలజిస్ట్. శ్రీలీల చిన్నతనంలోనే భరతనాట్యం నేర్చుకుంది. తన తల్లిలాగే డాక్టర్ కావాలనుకుంది. అటు ఎంబీబీఎస్ చదువుకుంటూనే ఇటు సినీరంగంలోకి బాలనటిగా అడుగుపెట్టింది. ఇప్పుడు స్టార్ హీరోయిన్ గా ఎదిగింది.

## ఖాళీ కడుపుతో ఈ ఆకులను తింటే ఎన్ని లాభాలో తెలుసా..?





జామపండ్లు ఆరోగ్యానికి ఎంత మంచివో అందరికీ తెలిసిందే..అలాంటి జామపండ్లు మాత్రమే కాదు.. జామ ఆకుల్లోనూ అలాంటి పోషకాలే పుష్కలంగా ఉంటాయని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. ఇందులో శరీరానికి అవసరమైన ఫైబర్‌తో పాటు విటమిన్ %ూ% సమృద్ధిగా లభిస్తుంది. దీంతో పాటు ఈ ఆకుల్లో విటమిన్ %జ%, ఫోలిక్ యాసిడ్, పొటాషియం, కాపర్, మాంగనీస్ కూడా ఉన్నాయి. ఇన్ని పోషకాలు నిండివున్న జామ ఆకులను ఉదయాన్నే ఖాళీ కడుపుతో తినడం వల్ల బాడీకి బోలెడు లాభాలు కలుగుతాయంటున్నారు నిపుణులు. ఆ లాభాలేంటో ఇక్కడ తెలుసుకుందాం..జామ ఆకుల్లో యాంటీ డయాబెటిక్ గుణాలు ఉన్నాయి. అంతేకాదు, ఉదయాన్నే ఖాళీ కడుపుతో జామ ఆకులను నమలడం వల్ల జీర్ణక్రియ మెరుగుపడుతుంది. ఇది అజీర్ణం, మలబద్ధకం, గ్యాస్, అసిడిటీ మొదలైన కడుపు సమస్యల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. కాబట్టి ప్రతిరోజూ ఉదయం జామ ఆకులను నమలండి. జామ ఆకుల్లో చాలా బయోయాక్టివ్ సమ్మేళనాలు ఉంటాయి. శరీరంలోని షుగర్‌ని తగ్గిస్తుంది.. అంతే కాదు ఖాళీ కడుపుతో జామ ఆకులను తీసుకోవడం వల్ల బరువు తగ్గడంలో ముఖ్యపాత్ర పోషిస్తుంది. శరీరంలో అధికంగా పేరుకున్న కొవ్వును కరిగించడంలోనూ జామాకు రసం అద్భుతంగా పనిచేస్తుంది.

## ఉమ్మడి ఖాతాలతో బోలెడు లాభాలు.



ఉమ్మడి ఖాతాలను ఇద్దరు లేదా అంతకంటే ఎక్కువ మంది దీన్ని ఉపయోగించుకోవచ్చు. ఇలాంటి ఉమ్మడి ఖాతాల వల్ల అనేక ప్రయోజనాలు కలుగుతాయి. బ్యాంకులలో జాయింట్ ఖాతాలను జీవిత భాగస్వామితో కలిసి లేదా పిల్లలతో కలిసి తెరవొచ్చు. స్నేహితులు, వ్యాపార భాగస్వాములతో ప్రారంభించవచ్చు. భారతీయ రిజర్వ్ బ్యాంకు మార్గదర్శకాల ప్రకారం జాయింట్ ఖాతాలో సభ్యుల సంఖ్యపై నిబంధనలు లేవు. అయితే కొన్ని బ్యాంకులు నలుగురికి మాత్రమే పరిమితం చేస్తున్నాయి. వీటిలో పొదుపు, కరెంట్, ఫిక్సడ్ లేదా రికరింగ్ డిపాజిట్ ఖ్షాతాలు ఉంటాయి. ప్రవాస భారతీయులు (ఎన్ఆర్ఐ) కూడా దేశంలోని పౌరులతో కలిసి ఉమ్మడి ఖాతాను తీసుకునే అవకాశం కూడా ఉంది. జాయింట్ ఖాతాను దానిలోని సభ్యులలో ఎవ్వరైనా నిర్వహించవచ్చు. ఒకరు మరణించిన తర్వాత మరొకరు దాన్ని కొనసాగించే అవకాశం ఉంటుంది. ఖాతాలోని ఏ లావాదేవీకైనా సభ్యులందరి సంతకం తప్పనిసరిగా కావాలి. అలాగే ఖాతాలోని సభ్యులందరూ తమ ఆధార్, పాన్, పాస్ పోర్టు లేదా ఓటరు గుర్తింపు కార్డులను అందజేయాలి. అదనపు భద్రత కోసం ఉమ్మడి ఖాతాకు నామినీకి కూడా నియమించుకోవచ్చు.ఉమ్మడి ఖాతాకు సంబంధించి అందరు సభ్యులకు సమానంగా బాధ్యతలు ఉంటాయి. ఖాతాలోని ఓవర్ డ్రాఫ్టులు, రుణాలు ఇతర వాటికి బాధ్యులుగా ఉంటారు. ఖాతాలోని డిపాజిట్ల ద్వారా వచ్చిన వడ్డీ ఆదాయాన్ని పన్ను విధించడం కోసం ప్రాథమిక ఖాతాదారుకు ఆపాదిస్తారు. సభ్యుల మధ్య ఏమైనా వివాదాలు ఏర్పడితే ఆ సమస్య పరిష్కారమయ్యే వరకూ ఖాతాను స్తంభించవచ్చు. అలాగే మూసివేయడానికి అందరి సమ్మతి అవసరం. ఉమ్మడి ఖ్షాతాను ప్రారంభించడం చాలా సులభం. ముందుగా బ్యాంకుకు వెళ్లి, జాయింట్ ఖాతా దరఖాస్తును పూర్తి చేయాలి. ఖాతాదారులందరి గుర్తింపు, చిరునామా రుజువు, లేటెస్ట్ పాస్ పోర్టు ఫోటోలను అందజేయాలి. ఖాతాను ఎవరు నిర్వహించాలో తెలిపే ఆపరేషన్ మోడ్ ను ఎంచుకోవాలి. ఆ బ్యాంకు నిబంధనలకు అనుగుణంగా ఖాతాలో కనీస డిపాజిట్ చేయాలి. అనంతరం మీ ఉమ్మడి ఖాతా అమల్లోకి వస్తుంది. ఉమ్మడి ఖాతాలో సభ్యులందరూ సమష్టిగా నిర్ణయం తీసుకోవచ్చు. ఇవి వ్యక్తిగత ఖాతాల కంటే ఎక్కువ వడ్డీ రేటును అందిస్తాయి. డబ్బు ఆదా చేయడానికి ఉపయోగంగా ఉంటాయి. ఇద్దరి వ్యక్తుల మధ్య నిధులను బదిలీ చేయడానికి అనుకూలంగా ఉంటాయి. ఉమ్మడి పెట్టుబడులు, ఇతర ఆర్థిక కార్యకలాపాలను చాలా సులభంగా నిర్వర్తించగలం. కుటుంబంలోని సభ్యులందరూ కలిసి తీసుకుంటే కుటుంబ ఆర్థిక వ్యవహారాలను చాలా సలువుగా ట్రాక్ చేయగలిగే అవకాశం కలుగుతుంది.

## వెతికితే మరో విరాట్, రోహిత్‌లు దొరకొచ్చు.




భారత్-ఆస్ట్రేలియా జట్ల మధ్య బోర్డర్-గవాస్కర్ టెస్టు సిరీస్‌లో భాగంగా రేపు అడిలైడ్‌లో రెండో మ్యాచ్ ప్రారంభం కానుంది. అయితే అంతకంటే ముందే టీమిండియా ఫాస్ట్ బౌలర్ జస్ప్రీత్ బుమ్రాకు ఐసీసీ శుభవార్త అందించింది. నవంబర్ నెలలో ఐసిసి ప్లేయర్ ఆఫ్ ది మంత్ అవార్డుకు బుమ్రా నామినేట్ అయ్యాడు. భారత్-ఆస్ట్రేలియా జట్ల మధ్య బోర్డర్-గవాస్కర్ టెస్టు సిరీస్‌లో భాగంగా రేపు అడిలైడ్‌లో రెండో మ్యాచ్ ప్రారంభం కానుంది. అయితే అంతకంటే ముందే టీమిండియా ఫాస్ట్ బౌలర్ జస్ప్రీత్ బుమ్రాకు ఐసీసీ శుభవార్త అందించింది. నవంబర్ నెలలో ఐసిసి ప్లేయర్ ఆఫ్ ది మంత్ అవార్డుకు బుమ్రా నామినేట్ అయ్యాడు.ఈ మ్యాచ్‌లో కెప్టెన్‌గా, బౌలర్‌గా బుమ్రా అద్భుత ప్రదర్శన చేశాడు. ఈ మ్యాచ్‌లో మొత్తం 8 వికెట్లు పడగొట్టి జట్టును 295 పరుగుల భారీ విజయాన్ని అందించాడు. %×జజ% ఇప్పుడు బుమ్రా బలమైన ప్రదర్శనను దృష్టిలో ఉంచుకుని ఈ ప్రత్యేక అవార్డుకు నామినేట్ చేసింది.పెర్త్ టెస్టులో బుమ్రా తొలి ఇన్నింగ్స్‌లో 30 పరుగులిచ్చి 5 వికెట్లు పడగొట్టాడు. దీంతో భారత్‌కు 46 పరుగుల ఆధిక్యం లభించింది. దీని తర్వాత రెండో ఇన్నింగ్స్‌లో 42 పరుగులిచ్చి 3 వికెట్లు పడగొట్టాడు. ఐసిసి పురుషుల ప్లేయర్ ఆఫ్ ది మంత్ అవార్డును రెండవసారి బుమ్రా గెలుచుకున్నాడు. ఈ ఏడాది జూన్‌లో ఈ అవార్డును గెలుచుకున్నాడు.జూన్ నెలలో జరిగిన టీ20 ప్రపంచకప్ టైటిల్‌ను టీమిండియా కైవసం చేసుకుంది. ఆ తర్వాత జస్ప్రీత్ బుమ్రా జట్టు విజయంలో కీలక పాత్ర పోషించాడు. తద్వారా ప్లేయర్ ఆఫ్ ద టోర్నీ అవార్డును గెలుచుకున్న బుమ్రా తన కెరీర్‌లో తొలిసారిగా ఐసీసీ పురుషుల ప్లేయర్ ఆఫ్ ద మంత్ అవార్డును గెలుచుకున్నాడు.ఇప్పటి వరకు సంవత్సరానికి రెండుసార్లు ఐసిసి పురుషుల ప్లేయర్ ఆఫ్ ది మంత్ అవార్డును గెలుచుకున్న ఏకైక భారతీయ ఆటగాడు శుభ్‌మన్ గిల్.. ఇప్పుడు ఈ రికార్డును సమం చేసే అవకాశం బుమ్రాకు దక్కింది.

Printed published and owned by Godishala Somaiah published from # 15-76,Medipally, Ghatkesar,Ranga reddy,Dist,Printed at Sri SehaSai Printers,IDA BalaNagar, Hyderabad,Editor : Godishala Somaiah,email:nhnews24@gmail.com,ph 9912580066,RNI APTEL/2012/45237..